**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.20-07-2017.**

# <u>హత్య కేసులో నిందితునికి జైలు మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2015వ సంవత్సరంలో **క్రైం.నెం.144/2015 సెక్షన్ 302 ఐ.పి.సి** కేసులో నిందితుడైన మహమ్మద్ యూనస్ బాష అలియాస్ చిప్ప (30 సం॥)కు ఈ రోజు అనగా ది.20.07.2017న 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునికి యావజ్జీవ జైలు శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.01.05.2015వ తేది రాత్రి 11.00 గం॥ల సమయంలో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత రాజరాజేశ్వరీ పేట ర్యాంప్ దగ్గర అదే పేటకు చెందిన ఖాదర్ వలి అనే ఆటో డ్రైవర్‌ని మరో ఆటో డ్రైవర్ అయిన ముద్దాయి మహమ్మద్ యూనస్ బాష అలియాస్ చిప్ప (30 సం॥) గతంలో ఆటో స్టాండ్‌లో సెక్రేటరీగా పనిచేసిన చనిపోయిన ఖాదర్ వలి అదే స్టాండ్‌లో ఆటో డ్రైవర్ అయిన ముద్దాయి మహిళా ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి నందుకు, అతనిని మందలించినందుకుగాను కక్షకట్టి దారి కాచి ఆటోకి ఉపయోగించే జాకీతోపాటు ఉపయోగించే మొద్దు చెక్కతో ఖాదర్ వలినీ బలంగా తలపైన కొట్టడంవలన అతను విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ ది.09.05.2015న చనిపోయినాడు చనిపోయిన ఖాదర్ వలి తమ్ముడు అయిన షేక్ బాజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసు స్టేషన్ ఇనస్పెక్టర్ శ్రీ ఎన్.ఎస్.వి.కె.దుర్గారావు గారు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినారు. ఈ కేసులో గడ్డం రాజేశ్వర రావు అదనపు పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున, సి.యమ్.ఎస్ ఇనెస్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో, సి.యమ్.ఎస్ హెచ్.సి శ్రీ మూర్తి గారి సహకారంతో, 20 మంది సాక్షులను విచారించి, ముద్దాయిపై నేరం ఋజువైనందున, 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టువారు జడ్జి శ్రీ టి.వేణుగోపాల రావు గారు ఈ రోజు అనగా ది.20.07.2017న నిందితునికి యావజ్జీవ జైలు శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

---xx---